**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 18-08-2018.**

# పోలీస్ మరియు ఇతర ప్రభుత్వ శాఖలతో అర్థసంవత్సర సమన్వయ సమీక్షా సమావేశం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్దీకరణపైకు సంబంధించిన అంశాలపై అలాగే నగరాభివృద్ధిలో భాగంగా జరుగుతున్న వివిధ పనులకు సంబంధించి పోలీసు శాఖ మరియు ఇతర శాఖల సహకారం మరియు సమన్వయంపై ది. 18.08.2018న పోలీస్ కమీషనర్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల వారితో సమన్వయ సమీక్షా సమావేశం పోలీస్ కమీషనర్ కాన్ఫిరెన్స్ హాలు నందు నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి గౌరవనీయులైన జిల్లా జడ్జిగారు, ఏ.సి.బి కోర్డు జడ్జిగారు, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగారు, జిల్లా కలెక్టర్ గారు, ఫారెన్సిక్ ల్యాబరేటరీ అధికారులు మరియు న్యాయ శాఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు, రెవెన్యూ, మున్సిపల్, సిఆర్‌డిఏ, ఎక్సైజ్ & ప్రొహిబిషన్, సిఐడి, ఆర్.ఎఫ్.ఎస్.ఎల్, గవర్నమెంట్ రైల్వేపోలీస్, ఏపిఎస్ఆర్‌టిసి, ఆర్ & బి, ట్రాన్స్‌పోర్ట్, విజయవాడ ప్రభుత్వ వైద్యశాల, ఇరిగేషన్ శాఖ, జైళ్ళ శాఖ, పంచాయితీ రాజ్, షోషల్ వెల్‌ఫేర్, డిఎమ్ & హెచ్‌ఓ, డబ్ల్యూడి & సిడబ్ల్యు, సి.డబ్ల్యూ.సి. మరియు మైన్స్‌కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యంగా ఈ సమావేశంలో వివిధ కేసులు మరియు సంఘటనల గురించి, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల ఆర్థిక, సైబర్ నేరాలు, వాటిని కట్టడి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, క్రొత్త చట్టాల అమలు గురించి, బాలలు మరియు మహిళా సమస్యలు పరిష్కారం మరియు సాధికారత గురించి, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో న్యాయ సలహాలు, నగరరాభివృద్ధిలో భాగంగా జరుగురుతున్న ఫైఓవర్ నిర్మాణాలు, ఇతర రోడ్డు మరమత్తు పనులు, పరిపాలనా పరంగా ప్రజల సమస్యలు పరిష్కారం తదితర అంశాలపై పోలీస్ మరియు ఇతర శాఖల పాత్ర, సమన్వయం మరియు సహకారం గురించి చర్చించడం జరిగింది.

రోడ్డు ప్రమాదాల కేసులు, సాధరణ కేసులు, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, దర్యాప్తు విధానం, నమోదు చేయాల్సిన ఐపిసి సెక్షన్ల గురించి న్యాయ శాఖ అధికారులు ఈ సమావేశంలో అవగాహన కలిగించడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో చట్టాల గురించి అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చట్టాన్ని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా చట్టపరిధిలో కేసులను పరిష్కరించాలని తెలియజేశారు. ఇతర శాఖల వారితో కలసి సంయుక్తంగా పని చేస్తే సత్వర న్యాయం జరిగేందుకు ఆస్కారం ఏర్పడుందని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రజలతో పోలీసులు మమేకం అయి, పోలీసు సేవలు విస్తృత పరిచి, ప్రజల భాగస్వామ్యంతో సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పి నూతన రాజధాని పోలీసు విధానాలు పీపుల్స్ ఫ్రెండ్లీగా మారాలని కోరారు.

**(మిగతాది తరువాత పేజీలో..)**

పోలీసులు మరియు ప్రజల మధ్య ఉండాల్సిన తత్సబంధాలు, ఆంధ్రప్రదేశ్ నూతన ప్రజా రాజధాని నేపథ్యంలో క్రొత్తగా ఏర్పడే అదనపు బాధ్యతలు మరియు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ఏ విధంగా సన్నద్ధం కావాలి, శాంతి యుత వాతావరణం మరియు శాంతి భద్రతలు సమాజంలో నెలకొల్పేందుకు పోలీస్ శాఖ నిర్వహించాల్సిన పాత్ర గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది.

అలాగే పోలీస్ శాఖ ప్రాదమికంగా అవలంభించే పద్ధతులను క్షుణంగా ఆచరించడం వలన పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం కలిగి వారి యెక్క భాగస్వామ్యంతో ప్రజలకు మరిన్ని సేవలను అందించవచ్చునని తెలిపారు. నేరం జరిగిన తరువాత కనిపెట్టడం కాన్నా నేర నియంత్రణ చర్యలలో భాగంగా ముందుగా నేరాలను నియంత్రించేందుకు ప్రజలలో అవగాహన తీసుకురావాలని దీనికి తగ్గటకు ప్రణాళికను తయారు చేసుకోవాలని పోలీస్ అధికారులకు కోరారు.

ఈ సమన్వయ సమావేశాలు మరిన్ని జరిపి అన్ని శాఖల సహకారంతో ప్రజలకు సత్వర సేవలు అందేల చర్యలు తీసుకోవడం జరిగుతుందని తెలియచేశారు.

అలాగే విజయవాడ అదనపు పోలీస్ కమీషనర్ శ్రీ యోగానంద్ ఐపిఎస్, లా అండ్ ఆర్డర్-1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ బ్రహ్మారెడ్డి ఐపిఎస్, క్రైమ్ డిసిపి శ్రీ రాజకుమారి ఐపిఎస్ మరియు ఏ.డి.సి.పి.లు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

---xx---